రాయపర్తి: బురహాన్‌పల్లిలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని పూజలు చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఖానాపురం: సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

కరీమాబాద్: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను సత్కరిస్తున్న లక్ష్మీనగర్ వాసులు

కాశీబుగ్గ: సీతారాముల కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్న ఈగ మల్లేశం

కల్యాణం.. కమనీయం

- ఊరూరా సీతారాముల పరిణయ వేడుకలు
- కనులపండువగా కార్యక్రమాలు
- మార్మోగిన శ్రీరామ నామస్మరణ
- మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక పూజలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: శ్రీరామనవమిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆదివారం సీతారాముల కల్యాణం కనులపండువగా జరిగింది. సీతారాముల వివాహానికి ఉత్సవ కమిటీల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పట్టువస్త్రాలు, మత్యాల తలంబ్రాలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని రాములోరి పెళ్లి తంతును కనులారా వీక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ నామస్మరణ మార్మోగింది. రాయపర్తి మండలంలోని రాయపర్తి, రాగన్నగూడెం, పెర్కవేడు, కొత్తూరు, కొండాపురం, ఊకల్, కాట్రపల్లి, మైలారం, జగన్నాథపల్లి, గట్టికల్, కొండూరు, బురహాన్‌పల్లి, కొలన్‌పల్లి, కేశవాపురం, కిష్టాపురం, సన్నూరు, వెంకటేశ్వరపల్లి, తిర్మలాయపల్లిలో శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాలు కనులపండువగా జరిగాయి. రాయపర్తి, బురహాన్‌పల్లిలో జరిగిన వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. మైలారంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సారథ్యంలో మైలారంలో మూడు వేల మందికి అన్నదానం చేశారు. మండలకేంద్రంలో స్వామి వారి కల్యాణానికి రూ. 50,116 కానుకగా అందజేశారు. ఖానాపురం మండలంలోని సీతారామచంద్రస్వామి, రంగాపురం కోదండరామాలయం, ధర్మారావుపేట శివరామక్షేత్రంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకలకు బీఆర్ఎస్ నేతలతో కలిసి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతంలో జరిగిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని అన్నదానం చేశారు. వరంగల్‌లోని కాశీబుగ్గ, లేబర్‌కాలనీ, ఓసిటీ, ఎనుమాముల, ఎస్ఆర్‌నగర్, ఎన్‌టీఆర్‌నగర్, బాలాజీనగర్, పైడిపల్లి, కొత్తపేట, ఆరెపల్లిలో శ్రీరామ నామస్మరం మార్మోగింది. అలాగే, వరంగల్ 3వ డివిజన్ ఆరెపల్లిలోని శ్రీరామాలయం, పైడిపల్లిలోని శ్రీచంద్రమౌళీశ్వరస్వామి, కొత్తపేటలోని శివాలయంలో సీతారాముల కల్యాణాన్ని కనులపండుగగా నిర్వహించారు. 14వ డివిజన్‌లోని సుందరయ్యనగర్, రెడ్డిపాలెంలో వేడుకలు జరిగాయి. 18వ డివిజన్ చెన్నారెడ్డి కాలనీలోని పంచముఖ నాగవీరేశ్వర ఆలయంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. 19వ డివిజన్ ఓ సిటీ రోడ్డులోని శ్రీసీతారామాంజనేయ లక్ష్మీగణపతి అయ్యప్పస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, బయ్యాస్వామి పాల్గొన్నారు. 20వ డివిజన్‌లోని భక్తమార్కండేయస్వామి ఆలయం, రంగనాథస్వామి ఆలయంలో కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఓసిటీలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీతారాముల పరిణయ వేడుక నిర్వహించారు. వరంగల్ 18వ డివిజన్ లేబర్‌కాలనీలోని చెన్నారెడ్డికాలనీలో నాగవిశ్వేశ్వర ఆలయంలో సీతారాముల కల్యాణంలో కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు. అలాగే, కరీమాబాద్ పరిధిలోని 32, 33, 39, 40, 41, 42, 43 డివిజన్లలోని ఆలయాలు శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. వరంగల్ ఎల్లంబజార్‌లోని సాయిసేవాదళ్ వీధిలో సంఘం సభ్యులు రాములోరి కల్యాణం జరిపించారు. నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట ద్వారక శ్రీవేణుగోపాల వేంకటేశ్వర స్వామి ఆల యం, శివాంజనేయ స్వామి ఆలయం, వరంగల్‌రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయం, 1వ వార్డు, కోర్టు వెనకాల, మాదన్నపేట చెరువు కట్టపై ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయం, నర్సంపేట 24 వార్డుతోపాటు గురిజాల, ముగ్దుంపురం, గుంటూరుపల్లి, లక్నేపల్లి, రామవరం, భోజ్యానాయక్‌తండా, ముత్తోజిపేట, రాజపల్లి, మాదన్నపేట, కమ్మపల్లి, దాసరిపల్లి, భాంజీపేట, చంద్రయ్యపల్లి, ఇటుకాలపల్లిలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. దుగ్గొండి మండలంలోని నాచినపల్లి రామాలయం, కేశవపురం వేంకటేశ్వరాలయం శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. వరంగల్ రామన్నపేటలోని రామలింగేశ్వరాలయం, స్టేషన్‌రోడ్డులోని కాశీవిశ్వేశ్వరాలయం, జేపీఎన్ రోడ్డులో ని గీతామందిర్, బట్టల బజార్ బాలావేంకటేశ్వరస్వామి ఆలయం, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్యాణోత్సవాలు వైభవంగా జరిగాయి. మేయర్ గుండు సుధారాణి, ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. నల్లబెల్లి మండలంలోని నారక్కపేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి తన సొంత ఖర్చులతో సీతారాముల కల్యాణం జరిపించి అన్నదానం చేశారు. పర్వతగిరి మండలం వడ్లకొండలోని రామాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, ఏనుగల్లులోని అభయాంజనేయస్వామి, శ్రీనగర్ గ్రామంలోని రామాలయంలో వేడుకలు జరిగాయి. వర్ధన్నపేటలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగిన వేడుకలో అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి సంధ్యారాణి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. సంగెం మండలవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మొండ్రాయి, ముమ్మిడివరం, ఎల్గూర్‌రంగంపేట, చింతలపల్లి, గవిచర్ల, రాంచంద్రాపురం, కాట్రపల్లి, కుంటపల్లిలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. పోచమ్మమైదాన్‌లోని భాష్పాంజనేయస్వామి ఆలయం, కొత్తవాడలోని ప్రసన్నాంజనేయస్వామి, భక్త మార్కండేయస్వామి ఆలయాలు, శ్రీశృంగేరి శంకరమఠం, ఎల్‌బీనగరంలోని లక్ష్మీగణపతి ఆలయం, సెకండ్ డాక్టర్స్ కాలనీలోని శ్రీవరద వేంకటేశ్వరస్వామి ఆలయం, దేశాయిపేట, లక్ష్మీ మెగా టౌన్‌షిప్, దేశాయిపేట రోడ్డు గణేశ్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయం, హనుమకొండ స్నేహనగర్ కాలనీలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం, విద్యారణ్యపురి విజయగణపతినగర్, ప్రశాంత్‌నగర్‌లోని రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. గీసుగొండ మండలంతో పాటు గ్రేటర్ వరంగల్ 15, 16 డివిజన్లలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని విశ్వనాథపురం, అత్తాపురంలో కార్యక్రమాల నిర్వహణకు వ్యాపారవేత్త అల్లం కిశోర్‌రెడ్డి రూ. 10 వేలు విరాళంగా ఇచ్చారు.

పర్వతగిరి: వడ్లకొండలో సీతారాముల కల్యాణానికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

రజతోత్సవాలను పండుగలా జరుపుకోవాలి : నన్నపునేని

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 6: బీఆర్ఎస్ 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పని చేస్తున్నదని, పార్టీ సాధించిన విజయాలను ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 21వ డివిజన్‌లో ఆదివారం పార్టీ డివిజన్ అధ్యక్షుడు జూపాక అనిల్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న రజతోత్సవాలను ప్రతి కార్యకర్త పండుగలా జరుపుకోవాలని, ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, మహిళా నాయకురాలు ముప్కె ప్రమీల, రవీందర్ పాల్గొన్నారు.

12న సాహిత్య-సంగీత సమ్మేళనం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 6: తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సమాఖ్య అండ్ ఏకశిలా కరౌకే క్లబ్ సంయుక్తంగా ఈ నెల 12న హనుమకొండ పద్మాక్షి గుడి దారిలోని డాక్టర్ బండారు జగదీశ్‌బాబు కళా నిలయంలో సాహిత్య-సంగీత సమ్మేళనం నిర్వహించనున్నట్లు ప్రముఖ కవి సిరాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభం కానున్న కార్యక్రమంలో గజవెళ్లి నరసింహస్వామి దంపతులకు సాహిత్య, సంగీత సత్కారం అందజేస్తామని, ఇందులో 'కవి సామాజిక వేత్తేనా...?' కవితాంశంగా తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో 15 మంది కవులు పాల్గొంటారని, అధిక సంఖ్యలో సాహితీవేత్తలు, కవితాభిమానులు హాజరు కావాలని కోరారు.

రోడ్డు మధ్యలో ధ్వంసమైన సీసీ

అదుపుతప్పితే డ్రైనేనే జీలోకే..

- ప్రమాదకరంగా ఎల్‌బీనగర్ తారకరామ వీధి రోడ్డు

ధ్వంసమైన సీసీరోడ్డుపై కొంతవరకే వేసి స్లాబ్

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 1: వరంగల్ 21వ డివిజన్ ఎల్‌బీ నగర్‌లోని తారకరామ వీధి రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంతంలోని చిన్న గల్లీ రోడ్డు నుంచి ద్విచక్ర వాహనదారులు భయం భయంగా వెళ్తున్నా రు. అసలే ఇరుకు రోడ్డు.. ఆపై శిథిలమైన సీసీ, చెత్తకుప్పలు, కొద్ది దూరం వరకే రోడ్డు ఉంది. అదుపుతప్పితే డ్రెయినేజీలో పడాల్సిందే. సుమారు రెండు దశాబ్దాల క్రితం నిర్మించగా సీసీ రోడ్డు, దానిపై వేసిన స్లాబ్ ధ్వంసమవుతోంది. పెద్ద గుంతలు ఉండగా పాదాచారులు సైతం వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు మురుగు కాల్వ దుర్వాసన, మరో వైపు గుంతలమయమైన రోడ్డుతో స్థానికులు అగచాట్లు పడుతున్నారు. ఈ గల్లీలో వాహనాలు ఏ మాత్రం అదుపు తప్పినా అంతే. ప్రమాదం బారిన పడాల్సిందే. ముందు జాగ్రత్తగా స్థానికులు గుంతలు ఉన్న రోడ్డుపై విద్యుత్ స్తంభాలు అడ్డుగా వేసుకుని నడకదారి ఏర్పాటు చేసుకున్నారు. అయినా రోడ్డుపై నడవడం కష్టంగా ఉంటోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని కోరుతున్నారు. అధికారులు దృష్టిసారించి తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

అర్చకుడిని దూషించిన కాంగ్రెస్ కార్పొరేటర్

- గతంలో సైతం ప్రత్యక్ష దాడులు
- మంత్రి సురేఖ దృష్టికి తీసుకెళ్తానంటున్న అర్చకుడు

ప్రధానార్చకుడు శ్రీనివాసస్వామికి వార్నింగ్ ఇస్తున్న కార్పొరేటర్ అనిల్‌కుమార్

వరంగల్‌చౌరస్తా, ఏప్రిల్ 6: గోవింద రాజులస్వామి ఆలయ ప్రధానార్చకుడిని కార్పొరేటర్ అసభ్య పదజాలంతో దూషించాడు. ఆదివారం ప్రారంభమైన ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సహిత గోవింద రాజులస్వామి తిరుకల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న ఆలయ అనువంశీయ అర్చకుడు వరయోగుల శ్రీనివాసస్వామిని అడ్డుకుని మరో అర్చకుడితో కల్యాణోత్సవాన్ని నిర్వహించాలని కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ ఆదేశించారు. దీంతో అర్చకులు విస్తుపోయారు. కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్న శ్రీనివాసస్వామిని కార్పొరేటర్ దూషిస్తూ ఆలయంలోకి రాకుండా చేస్తానని భక్తుల ఎదుటే చెదిరించాడు. దీంతో ఆలయ అర్చకులు కలుగజేసుకొని ఇరువురిని శాంతింపజేసి, తిరుకల్యాణోత్సవాన్ని కొనసాగించారు. ఈ విషయమై అర్చకుడు శ్రీనివాసస్వామిని వివరణ కోరగా.. ఆలయ ఆవరణలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆలయ భూములు కబ్జాకు గురువుతున్నాయని మంత్రి కొండా సురేఖను కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈ విషయమై కార్పొరేటర్ తనపై ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు గత అక్టోబర్‌లో కాళభైరవ ఉపాలయంలో పూజలు నిర్వహిస్తున్న తన సోదరుడిపై దాడి చేసినట్లు తెలిపారు. దాడి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని జీర్ణించుకోలేక కల్యాణోత్సవంలో వ్యక్తిగత దూషణకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ దృష్టికి మరోసారి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరనున్నట్లు ఆయన చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వర్ధన్నపేట, ఏప్రిల్ 6: మండలంలోని ఇల్లంద సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఇల్లందకు చెందిన సాతుపెల్లి ఎల్లయ్య(62) సైకిల్‌పై ఎస్సీ కాలనీలోని తన ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలోనే వెనకాలే వచ్చిన వాహనం అతడిని బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చందర్ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

దుగ్గొండి, ఏప్రిల్ 6: మండలంలోని తొగరాయిలో బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కో ఆర్డినేటర్ రజిత ఆదివారం ప్రారంభించారు. వేసవిలో ప్రజల దప్పిక తీర్చేందుకు షా మెంబర్ నల్ల శాంత సహకారంతో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో షా మెంబర్ కోరె లక్ష్మి, బాలవికాస ప్రతినిధులు దేవేంద్ర, శ్రీదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడిసెవాసుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి ప్రణయ్‌దీప్

నర్సంపేట, ఏప్రిల్ 6: గుడిసెవాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కల్లపెల్లి ప్రణయ్‌దీప్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ నగర్ గుడిసెవాసుల కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెస్పీ, డీబీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం నిర్వహించిన దీక్షల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ స్థలంలో నాలుగేళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. దీక్షల్లో డీబీడీపీఎస్ ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందె రవి, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్, కాలనీ వాసులు విజయ, స్వరూప, రమ, రేణుక, జ్యోతి, వసంత, మల్లికాంబ, రమేశ్, సారంగం, సంపత్, దేవేందర్, సురేశ్, రాజేరు, వెంకన్న పాల్గొన్నారు.

'ప్రజా ధర్నాను విజయవంతం చేయాలి'

నర్సంపేట, ఏప్రిల్ 6: హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఈ నెల 8న చేపట్టనున్న ప్రజా ధర్నాను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆదివాసీ పీవీటీజీ తోటి సేవా సంఘం గ్రామ అధ్యక్షుడు ఆకుల వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గుర్రం రవి పిలుపునిచ్చారు. మాదన్నపేటలోని కుమ్రంభీం విగ్రహం వద్ద ఆదివారం ప్రజా ధర్నా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. సాంబయ్య, రాజేందర్, రఘు, శరత్ బాబు, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, ప్రశాంత్, రాజు, శ్రీకాంత్, విజయ్, రాజ్‌కుమార్, గోవింద్, వీరస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, MOHAMMED ZIYA UR RAHAMAN (Old Name) H.No. 1-6-165, Bapuji Nagar, Kazipet, Mandal & Dist. Hanumakonda-506003 T.G, have Changed my name from MOHAMMED ZIYA UR RAHAMAN TO MOHAMMED ZIYAUDDIN (New Name) S/o MOHAMMED KHAJA MOINUDDIN. for all purposes.
NTW-6580

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఎస్సారెస్పీ కెనాల్‌లో ఒకరు గల్లంతు

రెహమాన్ (ఫైల్)

పర్వతగిరి, ఏప్రిల్ 6: కాళ్లకు అంటిన బురదను కడుక్కునేందుకు వెళ్లి ఎస్సారెస్పీ కాల్వలో ఒకరు గల్లంతైనట్లు ఎస్సై భోగం ప్రవీణ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. వరంగల్ ఎల్బీనగర్‌కు చెందిన నలుగురు వ్యక్తులు ఆటోలో అన్నారం షరీఫ్ గ్రామంలోని తమ బంధువుల ఇంట్లో జరిగిన ఫంక్షన్‌కు ఆదివారం వచ్చారు. తిరుగు ప్రయాణంలో కొంకపాక శివారులోని తీగరాజుపల్లి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఆటో ఆపారు. సుమేర్, అఫ్రోజ్ ఆటోలో ఉండగా, కాళ్లకు అంటిన బురదను కడుక్కుంటామని రెహమాన్ (28), ఖలీల్ కాల్వలోకి దిగారు. ఈ క్రమంలో రెహమాన్ కెనాల్‌లో గల్లంతయ్యాడు. అతడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

నేడు బల్దియాలో గ్రీవెన్స్

వరంగల్, ఏప్రిల్ 6: బల్దియా ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తెలిపారు. నేడు ఉదయం 10.30 నుంచి ఒంటిగంటల వరకు నగర ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. గ్రీవెన్స్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలని కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు.

ఔట్ సోర్సింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్

సమావేశంలో మాట్లాడుతున్న గోనె యువరాజ్

నర్సంపేట, ఏప్రిల్ 6: ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్ అన్నారు. పట్టణంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ రెన్యూవల్ సమయం పూర్తయిందని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం అన్యాయమని, జిల్లా ఆస్పత్రిలో కొత్తగా మంజూరైన కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పోస్టుల్లో సీనియారిటీ ప్రకారం పాత వారిని నియమించాలని కోరారు. వైద్య విధాన పరిషత్‌లో పని చేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా రిక్రూట్ చేసే పోస్టుల్లో అవినీతి లేకుండా, పారదర్శకత పాటించాలన్నారు. నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో 20 ఏళ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్న 15 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నూతన ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో విధులు నిర్వర్తించేందుకు తీసుకోవాలన్నారు. ఏళ్ల తరబడి నర్సంపేట సీహెచ్‌సీలో వైద్య విధాన పరిషత్ పరిధిలో ఏఎన్ఎం, ఎల్టీఎల్ఈ, డీఆర్ఏ, ఎంఎన్‌వో, జేఎస్‌డబ్ల్యూ, ఎస్‌జీ, పీసీసీ, ఈసీజీ తదితర విభాగాల్లో అమ్మ ఏజెన్సీ కింద విధులు నిర్వర్తిస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబాలను గడిపారన్నారు. జిల్లా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ అయి మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకున్న తర్వాత మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రిలో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు సుమారు 150కి పైగా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పోస్టులు కూడా మంజూరయ్యాయని తెలిపారు. ఆ పోస్టుల్లోకి సీనియారిటీ ప్రకారం 15 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తీసుకోకుండా విధుల నుంచి తొలగించడం సరికాదన్నారు. కలెక్టర్, డీఎంఈ స్పందించి ఔట్ సోర్సింగ్ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో బీఆర్టీయూ జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మీ నారాయణ, రుద్రారపు పైడయ్య, అడుప వేణు పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ

కరీమాబాద్, ఏప్రిల్ 6: ప్రతి ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు పాటించాలని మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం, వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సూచించారు. వరంగల్ 33వ డివిజన్ నాయకుడు కోడం శివకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని 50 మంది వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముష్కమల్ల సుధాకర్, కత్తెరశాల శ్రీధర్, మిట్ట నిషాంత్, సందీప్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

హెల్మెట్లు పంపిణీ చేస్తున్న మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం, ట్రాఫిక్ సీఐ రామకృష్ణ

కరీమాబాద్: ఖమ్మం జాతీయ రహదారిలోని ఆర్టీఏ జంక్షన్ నుంచి మామునూరు క్రాస్ వరకు డ్రైనేజీ లేక మురుగునీరు రోడ్డుపై పారుతున్నది. దీంతో కాలనీలకు వెళ్లే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఒకటో వార్డులో అన్నీ సగం పనులే..

అసంపూర్తి డైనేజీ నిర్మాణం.. ప్రజల అవస్థలు

నర్సంపేట, ఏప్రిల్ 6: నర్సంపేటలోని 1వ వార్డు సమస్యలకు కేరాఫ్‌గా మారింది. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమాన్‌ను ఆనుకొని ఉన్న ప్రధాన రహదారిలో చిలువేరు చక్రపాణి ఇంటి నుంచి డ్రైనేజీ నిర్మాణం కోసం రెండు నెలల క్రితం ఓ కాంట్రాక్టర్ కాల్వలు తీసి పనులు పూర్తి చేయకుండానే వదిలేశాడు. డ్రైనేజీ నిర్మాణం కోసం గుంత తీసి వదిలేయడంతో మురుగు నీరు నిలిచి దర్వాసన వస్తున్నదని స్థానికులు వాపోతున్నారు. 1వ వార్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమాన్ నుంచి మల్లంపల్లి మెయిన్ రోడ్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడింది. తాగునీరు వృథాగా పోతున్నా మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు మిషన్ భగీరథ పైప్‌లైన్ పట్టణంలోని అన్ని వార్డుల కంటే ముందుగా 1వ వార్డులో వేశారు. ఈ పైప్‌లైన్ నుంచి ఇండ్లకు కనెక్షన్లు ఇవ్వకుండా ప్రధాన రహదారుల బయటే వదిలేశారు. వాటి పైనుంచి వాహనాలు వెళ్తుండడంతో పైపులు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార